www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం | 25 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08



# ప్రపంచ స్థాయి నైపుణ్యతే లక్ష్యం

**విద్యార్థులను నైపుణ్యతలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్తాం**

**మంత్రి వివేక్ వెంకట స్వామి**

**ఇండియా స్కిల్స్ 2025-26 రిజనల్ కాంపిటేషన్**

**గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకట స్వామి**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా నందిగామ కన్హా శాంతి వనం లో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఇండియా స్కిల్ రిజనల్ కాంపిటిషన్ 2025-26 నేడు ముగింపు కు చేరుకుంది. ఈ ..మిగతా 2లో

# ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

**సమన్వయం సమష్టి కృషితో సక్సెస్**

**సమస్యల పరిష్కారానికి కృషి**

**నూతన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశా నిర్దేశం**

2





# నా స్వప్నం నెరవేర్చు

**పేదోడి ఆత్మగౌరవం ఇళ్లు**

**ఒకేచోట 2160 ఇళ్ళు**

**ఇది చరిత్రాత్మకం**

**ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగిరం చేయాలి**

**సీఎం చేతుల మీదుగా లబ్ధిదారులకు అప్పగింత**

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక**

**రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2,160 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్ నగర్ లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇళ్ల ప్లాట్లను రాష్ట్ర హోజింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2011 లో నేను గృహ నిర్మాణ శాఖ ..మిగతా 2లో

# విద్యార్థులకు ఇబ్బందులుండొద్దు

**పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ కె. హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్, ప్రథమ ద్వితీయ సంవత్సరాల పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్, ప్రథమ, ద్వితీయ సవత్సరం పరిక్షలు ఉదయం 9గం. నుండి మధ్యాహ్నం 12గం.వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ పరిక్షల కొరకు జిల్లా ..మిగతా 2లో



# సక్రమంగా చెత్త సేకరణ

**చెత్త సేకరణకు నూతన ట్రాక్టర్**

**కరీంనగర్, అక్షిత బ్యూరో :** కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్ లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్ కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ ..మిగతా 2లో

## ప్రపంచ స్థాయి నైపుణ్యతే లక్ష్యం




**మొదటి పేజీ తరువాయి...**
ముగింపు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. ఈ కాంపిటిషన్ లో సౌత్ ఇండియాలోని 5 రాష్ట్రాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు పుదుచేరి, లక్ష ద్వీప్ లకు చెందిన 300 మందికి పైగా పాల్గొన్నారు. కాంపిటిషన్ లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు నగదు ప్రోత్సాహం అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను త్వరలో జరగబోయే అంతర్జాతీయ కాంపిటిషన్లకు పంపనున్నట్లు నిర్వాహకులు తెలిపారు..ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ.... యువత విద్యతో పాటు ఏదో ఒక కొత్త రంగంలో నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. యూనియన్ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఒక మంచి కాంపిటిషన్ ఏర్పాటు చేశారన్నారు. రాబోయే తెలంగాణలోని యువతను నైపుణ్యం నేర్పించి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. 120 నూతన అడ్వాన్స్ స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా నూతనంగా ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన యువత సిద్ధంగా ఉంటుందన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులుండొద్దు



**మొదటి పేజీ తరువాయి...**
వ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఒకేషనల్ కోర్సుకు చెందిన 9716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, సరిపడ ఫర్నిచర్, వెలుతురు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా వుండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్ష కేంద్రం వద్ద బి.ఎన్.ఎస్ 163 చట్టం ప్రకారం 144 సెక్షన్ ఉంటుందని పరీక్షలు జరిగే సమయాలలో జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వుంచేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశ్న,జవాబు పత్రాల తరలింపులో జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులు, ఓ ఆర్ యస్ ప్యాకెట్లు, మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సమయానికి విద్యార్థులు చేరుకునేలా ఆర్ టి సి బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షలను ప్రశాంతంగా జరిగేల అధికారులు సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నా స్వప్నం నెరవేర్చు



**మొదటి పేజీ తరువాయి...**
మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్ నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు,రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకి కొనుగోలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మధ్యలోనే నిలిపి వేసి డంపింగ్ యార్డ్ మాదిరిగా మార్చిందని మండిపడ్డారు.తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల కృషి ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తిచేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుం దన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, ఇందుకోసం ఒక్కొక్క ఫ్లాట్ కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని ఒక్క ఫ్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ ఫీట్ ఉంటుందని వివరించారు. రూ.75కోట్లతో అంతర్గత రోడ్లు,ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కొరకు ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్ నగర్ లోకల్ లో ఇళ్లు లేని నిరుపేదలకు,తెల్ల రేషన్ కార్డు కలిగిన 1,000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్ నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రియలో ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్,తాసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ కే నరసింహ,మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మార్కెట్ కమిటీ చైర్మన్,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం

**సమన్వయం సమష్టి కృషితో సక్సెస్**

**సమస్యల పరిష్కారానికి కృషి**

**నూతన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దిశా నిర్దేశం**





**పటాన్చెరు, అక్షిత ప్రతినిధి :** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని సమిష్టి సహకారం,సమన్వయంతో ఆదర్శంగా తీర్చిదిద్దుదామని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు,ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులుగా పని చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదేళ్లపాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.
ఇంద్రేశం మున్సిపల్ అభివృద్ధికి ఇప్పటికే రూ.15 కోట్లు మంజూరు కావడం జరిగిందని.. అతి త్వరలో వీటికి సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సైతం అభివృద్ధి పనులకు కేటాయించబోతున్నట్లు తెలిపారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఇంద్రేశం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు.అనంతరం నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల,వైస్ చైర్మన్ పట్లోల్ల హరీష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా చెత్త సేకరణ



**మొదటి పేజీ తరువాయి...**
కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లలో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగాని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్, వంగల పవన్ ,పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్ , వేముల చంద్రశేఖర్ , వెంకటేష్ లతో పాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పది పరీక్షలు

### ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 45 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** బుధవారం నుండి మార్చి 18 వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు.

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాణా, ఇంటర్ విద్య శాఖ కమిషనర్ కృష్ణాదిత్యలతో కలిసి హైదరాబాద్ నుండి ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షల ఏర్పాట్లపై మాట్లాడుతూ బుధవారం నుండి మార్చి 18 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు 45 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం, జనరల్ , ఒకేషనల్ విద్యార్థులు కలుపుకొని 27018 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకుగాను సంబంధిత అధికారులతో ఇది వరకే సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని, 5 నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసి వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ఇంటర్ పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాలలో శానిటేషన్ తో పాటు, తాగునీరు, నిరంతరాయ విద్యుత్తు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదని, పరీక్ష విధులు నిర్వహించే వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని ,పరీక్షల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ తో పాటు, సిట్టింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, పరీక్షలకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్ 9848309004 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఆయా శాఖల అధికారులు ప్రత్యేకించి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అధికారులు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రం పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ చట్టం అమలు చేయాలని, పరీక్షలు నిర్వహించే రోజున పరీక్ష కేంద్రం చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలన్నీ మూసివేయాలని ఆయన ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు 45 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 45 మంది డిపార్ట్మెంటల్ అధికారులను నియమించడం జరిగిందని వెల్లడించారు.



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు, అలాగే వచ్చే నెల 14 నుండి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా,సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డిఓ వై. అశోక్ రెడ్డి ,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, డిఈఓ బిక్షపతి, సంబంధిత శాఖల అధికారులు, ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

### 23 కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

**నిర్మల్, అక్షిత బ్యూరో,ఫిబ్రవరి 24:** జిల్లాలో రేపటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నేపథ్యంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా చర్యలు చేపట్టిందని వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 23 పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భారతీయ న్యాయ



సంహిత (దీచీూ) సెక్షన్ 163 అమలు చేయబడుతుందని, గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రశ్నాపత్రాల రవాణా నుండి పరీక్ష అనంతరం సమాధాన పత్రాల భద్రత వరకు ప్రత్యేక ఎస్కార్ట్ సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. పరీక్షల ప్రారంభం నుండి ముగింపు వరకు నిరంతర పోలీసు పెట్రోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, పరీక్షల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు కొనసాగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.

# దాతల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేయొద్దు

### ఇలా చేస్తే రాబోయే రోజుల్లో దాతలు వెనుకడుగు

### గ్రామాభివృద్ధికి కుంటు పడుతుంది


### హనుమాన్ యూత్ అధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయనికి లేఖ




**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** దాతల సహకారంతో నిర్మించిన కళా వేదిక తొలగింపు వారి మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం జరుగుతుందని నిర్నేముల హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు. గ్రామంలో హమమాన్ యూత్ అసోసియేషన్ గత 12 ఏళ్లుగా ఈ సంస్థ వివిధ సామాజిక మరియు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందనీ, గ్రామంలోని పాత పాఠశాల ప్రాంగణంలో మేము గ్రామస్తుల సహకారంతో గ్రామంలో ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక చైతన్యం కోసం, ముఖ్యంగా దేవి నవరాత్రుల వంటి పండుగల నిర్వహణకు పరిమాణంలో ఒక వేదికను నిర్మించినట్లు, ఇది ఏ ఒక్క వ్యక్తి స్వంతం కాదు, గ్రామస్తులందరి ఉమ్మడి ఆస్తి అని, ఈ వేదిక నిర్మాణం కోసం గ్రామస్తులు, భక్తులు మరియు దాతలు తమ కష్టార్జితాన్ని వెచ్చించారాన్నారు. ప్రభుత్వ ధనంపై భారం పడకుండా, సామాజిక బాధ్యతతో దీనిని నిర్మించడం జరిగిందన్నారు. ఈ వేదిక ప్రభుత్వానికి ఒక అదనపు సౌకర్యం వంటిదనీ, దీనివల్ల ప్రభుత్వ అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు మరియు గ్రామ సభలు నిర్వహించుకోవడానికి ఎంతో సులభమవుతుంది, తద్వారా ఇది భవిష్యత్తులో ఒక శాశ్వత ప్రజా వనరుగా ఉపయోగ పడుతుందన్నారు. ఇన్ని రకాలుగా ఉపయోగం కోసం నిర్మించిన వేదికను ప్రస్తుతం ప్రతిపాదించిన శ్రీ శక్తి భవన నిర్మాణానికి అవసరమైన ఖాళీ స్థలం ఇక్కడే అనే ఉద్దేశ్యంతో అక్కడ భవనాన్ని నిర్మించడానికి తగినంత వెసులుబాటు ఉన్నదని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. అన్ని కోణాల ఆలోచన చేసి రాజకీయ ఉద్దేశ్యాలు పక్కన పెట్టి సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో తిరిగి సర్వే చేయించి, పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో భవన నిర్మాణాన్ని చేపట్టాలని యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# ఘనంగా శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణం ద్వారకాపురి కాలనీలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సండ్ర వెంకట వీరయ్య కి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమా మహేశ్వరరావు,కోటగిరి వెంకట్రావు, మల్లూరు అంకమరాజు ఇతర నేతలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

**వరంగల్,సిపి**




**వరంగల్, అక్షిత బ్యూరో:** ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బీ ఎన్,ఎస్,ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో(హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) 25 ఫిబ్రవరి నుండి 18 మార్చి వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సీపీ తెలిపారు.

పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం.

పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25 నుండి 18 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సీపీ ఆదేశించారు.

ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని సీపీ హెచ్చరించారు.

## సిద్దూర్‌లో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ

**పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపు**



**నిర్మల్/భైంసా, అక్షిత బ్యూరో, ఫిబ్రవరి 24:** భైంసా మండలంలోని సిద్దూర్ గ్రామంలో మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ భూమిపూజ చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్రాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యా రంగం మరియు మహిళా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా గ్రామీణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లెపు ద్రౌపతి బాయి, యువ నాయకుడు మల్లెపు సుధాకర్, మాజీ సర్పంచ్ మారుతి, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఏపీఓ, ఎంపీఓ హరీష్, గ్రామ కార్యదర్శి కైసర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్, 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు. ఇంటర్, 10వ, తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణరావు అన్నారు.

మంగళవారం రాష్ట సచివాలయం నుండి ఇంటర్ 10వ. తరగతి పరిక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్ పి లు, విద్యాశాఖ అధికారులు, వైద్యశాఖ అధికారులు,ఆర్ టి సి అధికారులు, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి కార్యదర్శులు,కమిషనర్లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరిక్షలు వుంటాయని, 10వ. తరగతి వార్షిక పరిక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు ఉంటాయని, ప్రతి పరిక్ష కేంద్రంలో త్రాగునీరు, పారిశుద్యం, వెలుతురు, సరిపడా పర్నిచర్ వుండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు, పోలీస్ బందోబస్తు, ప్రశ్న ,జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మద్య పరిక్ష కేంద్రాలకు తరలించాలన్నారు.విద్యార్థులు పరిక్ష సమయానికి చేరుకునేలా, ఆర్ టి సి అధికారులు బస్సులు నడపాలన్నారు.

ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పి



లక్ష్మీనారాయణ,లతో కలిసి పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ వీసీ అనంతరం ఇంటర్మీడియట్,ఎస్.ఎస్.సి (రూజ) పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన సన్నద్ధతపై .. జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్ని లైన్ శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చూడాలన్నారు .ఈ సంవత్సరం జిల్లా లో ఇంటర్మీడియట్ లో మొత్తం 28 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు గాను 12,813 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకానున్నారన్నారు . పదవ తరగతి పరీక్షకు 50 పరీక్షా కేంద్రాలు, 8933 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తగిన ఫర్నిచర్, తాగునీరు, పారిశుద్ధ్యం, సరైన వెలుతురు, గాలి ప్రసరణ మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సున్నితమైన కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల రవాణాకు అవసరమైన పోలీస్ ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రవాణా శాఖ ద్వారా గ్రామీణ మరియు దూర ప్రాంతాల విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య శాఖ పరీక్షా కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స సదుపాయాలు, అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ పరీక్షల సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పారదర్శక నిర్వహణ కోసం ప్రతి పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ బస్టాండ్ లోని షాపులను టెండర్లతో స్థానికులకు కేటాయించాలి

**సంవత్సరం గడుస్తున్న పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**



**భీమదేవరపల్లి- అక్షిత ప్రతినిధి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ బస్టాండుపై ఆర్టీసీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. బస్టాండ్ లోని రెండు షాపింగ్ కాంప్లెక్స్ లను గతంలో టెండర్లు పెట్టి ఆర్టీసీ అధికారులు కిరాయిలకు ఇచ్చేవారు. గత సంవత్సరం ఏప్రిల్ తో టెండర్లు పూర్తయి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు టెండర్లు పిలవడం లేదు. దీంతో ఆశావాహులు ఎదురుచూస్తూనే ఉన్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్ లోని రెండు షెటర్లు టెండర్ల ద్వారా కిరాయికి ఇవ్వడం వల్ల ఆర్టీసీకి ఆదాయం తోపాటు నిరుద్యోగులకు ఉపాధి తో ఆర్థిక భరోసా కలుగుతుంది. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు చొరవ తీసుకొని షాపింగ్ కాంప్లెక్స్ రెండు రూములను టెండర్లు ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు.

## నేషనల్ టాలెంట్ టెస్ట్‌లో అచ్చంపేట విద్యార్థుల సత్తా



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** ఇన్స్టిట్యూట్ అఫ్ మాథ్స్ ఌ సైన్స్ వారు నిర్వహించిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో అచ్చంపేట పట్టణానికి చెందిన విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచారు. పోటీపరీక్షలో పాల్గొన్న ఇచ్ దయాన్ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి పట్టణానికి గౌరవం తీసుకొచ్చారు. 4వ తరగతి జోనల్ ర్యాంక్--1 రూపేష్, 5వ తరగతి జోనల్ ర్యాంక్--4 రిషిక్ గౌడ్, 6వ తరగతి జోనల్ ర్యాంక్--5 జి. సుష్మ ప్రతిభ కనబరిచారు. అలాగే 8వ తరగతి నేషనల్ ర్యాంక్--3 అర్పిత్ కృష్ణ, 9వ తరగతి స్టేట్ ర్యాంక్--2 కె. రాకేష్ సాధించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# ఇంటర్, టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు

**ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు**

**పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో టెన్త్, ఇంటర్ పరీక్షలపై సమీక్షా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ ........ పదో తరగతి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సూచించారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్నతసేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ.......... ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి వార్షిక పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కి కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలుకు ప్రథమ సంవత్సరం 7,557 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 7,616 మంది కలిపి మొత్తం 15,173 మంది విద్యార్థులు హాజరు కానున్నారని వివరించారు. పదో తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16, వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మొత్తం 10,683 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, అందులో 5,264 మంది బాలురు, 5,394 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లాలోని 257 ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల మరియు ఇతర మాధ్యమాల పాఠశాలల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు వివరించారు.

పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించామని వివరించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రపరచడం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే, విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు, పరీక్షలు సజావుగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల మధ్య సమన్వయం కొనసాగుతున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఈఓ రమేష్ కుమార్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, డిఎంహెచ్ఓ రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ సెక్టోరిల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిటెక్ పరీక్షాఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభకనబరచిన సాయిస్ఫూర్తి

**రెడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్;** మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ రెండవసంవత్సరం మొదటి సెమిస్టరు పరీక్షాఫలితాలు మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ వారు ప్రకటించారు. సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉత్తమ కళాశాలగా నిలిపారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలియజేసారు.బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు:
1.ట్రిపుల్ఈ–బొగ్గం.శ్రీవాహిని–8.15/10యస్జీపిఎ 76.5 శాతం,దునుకు.నిఖిల్–7.3/10, 68.బన్నే.సిద్ధార్థ–6.8/10,63శాతం. 2.ఈసిఈ–తాళ్లూరి.నాగశ్రీ–8.95/10,84.5,షేక్.రహెమాన్–8.06/10,81శాతం,తిప్పర్తి.మోహన శ్రీ–8.55/10 ,80.5.3.3. సియసి–ఓరుగంటి.సద్వర్షిణి–8.90/10,84,నల్లనిచక్రవర్తుల. ఆశ్రిత–8.55/10,80.5,షేక్.సమీర–8.55/10,80.5,తేజావత్.నాగరాజేశ్వరి–8.30/10,78,4) సియస్ యం–పాలోజు.విజయలక్ష్మి–9.25/10,87.5,శీలం. సౌమ్య–9.2/10, 87,అడపా.దుర్గా బాంధవి–8.55/10,80.5బన్నే.ఉమామహేశ్వరి–8.55/10,80.5,చీమల.మహేశ్వరీ –8.55/10,80.5,5. ఏఐ అండ్ డియస్–చిన్నంశెట్టి.యుగంధర్–8.7/10,80.09,తోకల.ఝాన్సీ –8.06/10,80,మోటేపల్లి.భావన శ్రీ –8.55/10,80.5,కళ్యాణపు.ఉష –8.55/10,80.5,చల్లారి.హారిక–8.55/10,80.5 శాతం సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ ఏవరేజ్ తో బ్రాంచీల వారీగా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలోప్రముఖపారిశ్రామికవేత్త,విద్యాధికులు,˜వాటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, ఎంపీ మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా.బండి.పార్థసారథిరెడ్డి , విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గామాట్లాడుతూఉపాధ్యాయులు,తల్లీదండ్రులు మరియువిద్యార్థినీ,విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో పరీక్షలు విజయానికి ఒక సోపానం దానికి మీ శాయశక్తులా కృషి చేయడం వల్ల మీ కృషి మీకు అద్భుతమైన ఫలితాలు తెస్తుంది అన్నారు.మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. ప్రిన్సిపాల్ డా.వూటుకూరి శేషారత్నకుమారి , కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాములు.శేఖర్ బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్,అన్నీ ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగువారు విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## రాబోయే బడ్జెట్‌లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** రాబోయే బడ్జెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సామాజిక తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు ప్రొ. మురళి మనోహర్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఉ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ దేవళ్ల సమ్మయ్య, టీపీసీసీ ఓబీసీ కన్వీనర్ డా. కేతూరి వెంకటేష్ కోరారు. ఈ మేరకు బీసీ సబ్ ప్లాన్ లో అధిక నిధులు కేటాయించాలని కోరుతూ సచివాలయంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ కాంట్రాక్టులలో బీసీలకు రిజర్వేషన్ లు కల్పించడంతోపాటు బీసీ కులవృత్తుల ఉపాధి కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చినా వాగ్దాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పసి పాప మృతికి కారణమైన వ్యక్తులను బహిరంగంగా శిక్షించాలి..

**రెడ్ల దురహంకారాన్ని ప్రజలు తిప్పి కొట్టాలి**

**రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోంది**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** రాష్ట్రంలో ఇప్పటికీ రెడ్ల దురహంకారం కొనసాగుతోందని, వారి కనుసన్నల్లోనే పోలీస్ వ్యవస్థ నడుస్తోందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య మండి పడ్డారు.నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలోకి ప్రవేశించకుండా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీల కుటుంబాలను అడ్డుకోవడంతో పాటు పసి పాపను తొక్కి చంపిన రెడ్లను బహిరంగంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.పసి పాప అనే కనికరం లేకుండా కాళ్ళతో తన్ని చంపడం దుర్మార్గపు చర్యగా వర్ణించారు.75 శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలు ఇప్పటికీ అగ్ర కులాల నాయకుల చేతిలో అణచివేయ బడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పాలన చేతిలో పోలీసులు వ్యవస్థ కీలుబొమ్మగా మారిందని,వారి కనుసన్నల్లోనే పోలీసులు నడుచుకుంటున్నారే తప్ప సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.అగ్రకుల నాయకులకు కొమ్ము కాసి చిన్నారి మృతికి పరోక్ష కారకులైన ఎస్ఐ,సీఐలను తక్షణమే విధుల నుండి తొలగించి,శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.చిన్నారి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పోరాడుతుందని హెచ్చరించారు.రెడ్ల దురహంకారాణికి బలైన చిన్నారి మృతిని నిరసిస్తూ సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని జ్యోతిబా పూలే విగ్రహం వద్ద నుండి కొత్త బస్టాండ్ వరకు కొవ్వతులతో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు,ఉద్యోగులు,విద్యార్థి సంఘాల నాయకులు, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## పసికందును హత్య చేసిన కుల ఉన్మాదులను కఠినంగా శిక్షించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు**



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** నాగర్ కర్నూలు మండలంలోని కొమ్మెర గ్రామంలో దేవుని దర్శనానికి వెళ్లిన గణేష్ మౌనిక కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి టెంకాయల రూములో రెండు మూడు గంటల పాటు గణేష్ పై దాడి చేసి కొడుతుంటే పాపముఖము చూసి విడిచి పెట్టాలని ప్రాధేయపడిన గణేష్ భార్యను కులం పేరుతో దూషించి మరియు వారి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైనటువంటి కుమ్మెర గ్రామ అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి వారిపై మర్డర్ కేసు పెట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిరసన ధర్నాలకు పిలుపు ఇవ్వడంతో కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టడం జరిగినది కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనకు బాధ్యులైన కఠినంగా శిక్షించి మౌనిక గణేష్ బాధ్యత కుటుంబాలకి న్యాయం చేయాలని సిపిఎం చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో కుల దురహంకార దాడులకు పాల్పడితే రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే గాని ప్రభుత్వ అధికారులైనటువంటి కలెక్టర్ ఎస్పీ కానీ బాధిత కుటుంబానికి రక్షణ కల్పించి ఆదుకునే చర్యలు చేపట్టలేదని అంతేకాకుండా దాడికి పాల్పడిన వారిని వదిలేసి బాధితులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ, సీఐ, డీఎస్పీ లను సస్పెండ్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య నాయకులు చంద్రయ్య. పరుశురాములు అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు జెఎసి చైర్మన్ కానుగుల జంగయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి జగన్ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రఘుపతి నాయక్ డివైఎఫ్ఐ నాయకులు శేఖర్ మరియు షాడో జగన్ కెవిపిఎస్ ఊరుకొండ మండల అధ్యక్షులు రవి, కెవిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ ఉపేందర్ యాదవ్, పులిజాల నవీన్ కృపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల ఉపన్యాసపోటీలలో సత్తా చాటిన నర్మెట విద్యార్థులు...




**నంగునూరు, అక్షిత ప్రతినిధి:** స్కిల్ ఇన్ విలేజ్ కాకతీయ సాండ్ బాక్స్,దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలలో నర్మెట్ట విద్యార్థులు విజయం సాధించారు,ఈ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా 3400మంది విద్యార్థులు పాల్గొనగా అందులో నుండి జిల్లా స్థాయికి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 10 మంది ఎంపిక అయ్యారు అందులో నుండి రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థులు పోటీ పడి రెండవ మరియు మూడవ బహుమతులు కైవసం చేసుకోన్నారు. జిల్లా స్థాయి లో నిర్వహించిన పోటీల్లో జూనియర్స్ విభాగంలో ఐదు మంది సీనియర్స్ నుండి 5 ఐదు మంది గెలుపొందడం జరిగింది, సీనియర్స్ విభాగం లో ఎనిమిదవ తరగతి కి చెందిన శివకుమార్ మరియు ఆరవ తరగతికి చెందిన శరణ్య గెలుపొందరు.రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి వచ్చిన విద్యార్థులను నంగునూరు మండల ఎంఈవో తగిరెడ్డి దేశి రెడ్డి మరియు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు,ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని విద్యార్థులను మరియు ఎస్ వి ఐ టీచర్ మాంకాల సంధ్య ను అభినందిస్తూ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పసిబిడ్డ హత్యకు న్యాయం ఎక్కడ?

**అగ్రకుల దురహంకారానికి తక్షణమే సంకెళ్లు వేయాలి**

**గుడిలోకి వెళ్లిన పాపానికి బహుజనులపై దాడులా?**

**అగ్రకుల దాడులు అరికట్టాలి**

**బహుజనులకు గుడి హక్కు నిరాకరణ అన్యాయం**

**మద్దూర్‌లో ఉవ్వెత్తున ఎగసిన నిరసన**




**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** అగ్రకుల దాడిలో పసి బిడ్డ మృతి చెందిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మద్దూర్ పట్టణ కేంద్రంలో దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘాటైన నిరసన ర్యాలీ నిర్వహించారు. నూతన బస్టాండ్ నుంచి ఓల్డ్ బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో "నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి", "బహుజనులకు దేవాలయ హక్కులు కల్పించాలి" అంటూ నినాదాలతో పట్టణం మార్మోగింది.

తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతర సందర్భంగా చాకలి కులానికి చెందిన అమాయక కుటుంబాన్ని గుడిలోకి ప్రవేశించవద్దంటూ అడ్డుకుని, అగ్రకుల రెడ్డులు దాడికి పాల్పడి రెండు నెలల పసికందు మృతికి కారణమవడం అమానుషమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్లతో తన్ని, రాడ్లతో కొట్టడం వంటి దారుణ చర్యలు మానవత్వానికి మచ్చ అని, బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ? "దేశంలో అందరం హిందువులమే అంటారు, కానీ బహుజనులు దేవుడిని దర్శించుకోవడం కూడా నేరమా? గుడిలోకి వెళ్లే హక్కు లేదని చెప్పే అగ్రకుల భావజాలమే ఈ దాడులకు మూలం" అని ప్రశ్నించారు. బ్రాహ్మణీయ ఆధిపత్య భావజాలంతో శూద్ర, బహుజన వర్గాలను అణగదొక్కే కుట్రలు నిత్యం జరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు.

ఈ నిరసనలో డీబీఎస్‌యూ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, రజక సంఘం, పీఎన్ఎం, కేవీపీఎస్ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. కాశి, గౌస్, వెంకటేష్, శ్రీకాంత్, లాలప్ప, మొగుళప్ప, వెంకటప్ప, భాస్కర్, కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు మాట్లాడుతూ నిందితులకు కఠిన శిక్ష పడే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, కులవివక్ష దాడులపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# మీ ఆలోచనే మీకు పెట్టుబడి

**గీతంలో నిర్వహించిన ముఖాముఖిలో వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో వెల్లడి**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు.గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు.ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ,దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు.వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని,విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు.దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు.





విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం,సహచరులతో సహకరించడం,జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. ఏ వ్యక్తీ ఒంటరిగా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించలేడని ఆయన పునరుద్ఘాటించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక వాతావరణంలో విద్యార్థులు తక్షణమే స్పందించడం నేర్చుకోవాలని,నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్ వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు.

మానవ మెదడుకు పరిమితి ఉందంటూ,ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించాలని,వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపరచమంటూ ప్రోత్సహించారు.విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు.సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే,ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు.మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు.

ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్.సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్.శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు.ఈ ముఖాముఖిలో ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు

## ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రారంభమవుతున్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ మందిరం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించబోయే పబ్లిక్ పరీక్షల కోసం విద్య, వైద్య, పోలీసు తదితర సంబంధిత శాఖల సమన్వయంతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు, అలాగే పదవ తరగతి (ఎస్ఎస్‌సి) పబ్లిక్ పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో, పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్, చీటింగ్, మాల్‌ప్రాక్టీస్, ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ ఆదేశించారు.



విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు కూర్చోవడానికి తప్పనిసరిగా డబుల్ డెస్క్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని, గాలి, వెలుతురు సదుపాయం కలిగిన తరగతి గదులు ఉండేలా చూడాలని సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఆశా వర్కర్ల ద్వారా హెల్త్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.

మాస్ కాపీయింగ్, పేపర్ చిట్స్ లేదా ఇతర మార్గాల ద్వారా చీటింగ్ అక్రమాలకు పాల్పడే వారికి ఉపేక్షించరాదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి సిట్టింగ్ స్క్వాడ్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి చీటింగ్ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఉండేలా చూడాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బి.ఎన్.ఎస్ సెక్షన్ 163, సి.ఆర్.పి.సి సెక్షన్ 144 అమలు చేయాలని ఆదేశించారు.

ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వాటిని పోలీస్ పహారాలో పరీక్షా కేంద్రాలకు తరలించి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల కవర్లను పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందు మాత్రమే సీసీటీవీ నిఘాలో తెరవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులు పరీక్షకు గరిష్టంగా 5 నిమిషాల ఆలస్యంతో వచ్చినా అనుమతించాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ ఏర్పాటు చేసి, విద్యార్థులు తెచ్చే పుస్తకాలు, బ్యాగులు, ఇతర వస్తువులను అక్కడే ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ మరియు అవసరమైన స్టేషనరీతో మాత్రమే విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో ప్రవేశం కల్పించాలని తెలిపారు. హాల్ టికెట్లను వెబ్‌సైట్ లేదా వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహించబోయే ఇంటర్మీడియట్, ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలను నిర్వహించేందుకు

కావలసిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కౌసర్ జహాన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గిడ్డంగులతో రైతులకు మేలు

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** రైతులు పండించిన ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగుల నిర్మాణాలు చేపట్టడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 18,300 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అధిక సామర్థ్యం గల గోదాములతో పాటు ఆధునిక గోదాముల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతున్నట్టు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వీటిని నిర్మాణాలకు పూనుకున్నదని చెప్పారు. ఆహార ఉత్పత్తుల దిగుబడులకు అనుగుణంగా వ్యవసాయ మార్కెట్ స్థలాల్లో గోదాములను నిర్మిస్తే రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణాలో అత్యధికంగా అత్యధికంగా వరి పండించే జిల్లాల్లో కరీంనగర్ ఒకటని, దిగుబడులకు తగ్గట్టుగా గోదాములు అందుబాటులో ఉండాలన్నారు. ఈ ప్రాంత రైతుల కోరిక మేరకు రామకృష్ణ కాలనీలో గోదాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గోదాం నిర్మించాల్సిన అవసరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ 19 కోట్ల రూపాయల మంజూరు చేశారన్నారు. అంతకు ముందు గోదాముల నిర్మాణాలకు అవసరమైన ఎస్సారెస్పీ స్థలం కేటాయింపు కోసం రాష్ట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో సహకరించారన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో గిడ్డంగుల నిర్మాణాలు చేపడతున్నామన్నారు. నిర్మాణ పనుల వేగం పెంచడమే కాకుండా పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నామన్నారు. ప్రమాణాలు పాటించని వారిపై ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేత, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, దావు సంపత్ రెడ్డి, మాచర్ల అంజయ్య, కొమ్మెర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాకు రైతుల చూపులు

### రైతు సంఘం నేతలు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** తెలంగాణలో రైతాంగం మొత్తం రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. 3 నెలలుగా రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతాంగంకు క్యాబినెట్ సమావేశంలో చర్చించారా..? లేదా అనేది రైతాంగానికి ఆత్రుతగా ఉందని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఆర్.మంగారెడ్డిలు ప్రశ్నించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ

యాసంగి సీజన్ లో ఎకరానికి రూ.6 వేల చొప్పున అందించాల్సిన రైతు భరోసా ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన లేదని, సిఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాపై పలుమార్లు ప్రకటించిన అమలుకు నోచుకోక పోవడం విచారకరమన్నారు. యాసంగి సీజన్ కూడా పూర్తి కావస్తుంది. అయినా రైతు భరోసా అందడం లేదన్నారు.

జనవరి మొదటి వారంలో అని ఒకసారి, సంక్రాంతి పండుగకు అని ఒకసారి, జనవరి నెలాఖరు అని మరోసారి, మున్సిపల్ ఎన్నికల అనంతరం వెంటనే రైతు భరోసా అందిస్తామని ప్రకటనలు మాత్రం వచ్చాయని, రైతులకు మాత్రం వారి ఖాతాలలో డబ్బులు జమ కాలేదన్నారు. ప్రభుత్వం అందించే పథకం కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పథకంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కనీసం రైతు భరోసాపై చర్చ కొనసాగలేదన్నారు. రైతులకు భరోసా ఎప్పుడు అందిస్తారనే విషయం ఇంకా స్పష్టత రాకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు.

యూరియా సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ ను ప్రవేశపెట్టడం వల్ల రైతులకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. వరిపొలాలు పొట్ట దశలో ఉన్నాయని ఈ సమయంలో యూరియా అవసరం ఎక్కువగా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన యాప్ మూలంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని, అందుకే ప్రభుత్వం యాప్ విధానాన్ని రద్దుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# క్రీడల్లో రాణించాలి

### క్రీడాకారిణులను సన్మానించిన ఎమ్మెల్యే





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో ప్రతిభకనబర్చిన తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో సీఎం కప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ,అంతర్జాతీయ వేదికలపై మన క్రీడాకారులు రాణించాలన్నారు.పతకాలు సాధిస్తూ మన కీర్తిని ఖండాతరాలు దాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మానగర్ గ్రామ సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంత్ కేతిరెడ్డి లింగారెడ్డి, హైస్కూల్ విద్యార్థినులతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# చెడు వ్యసనాలకు తావివ్వొద్దు

## విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి

**జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారిని కవిత దేవి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** విద్యార్థులు మంచి లక్షణాలు అలవర్చుకొని, ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా తమను తము కాపాడుకుంటూ విద్యలో ముందజలో ఉండాలని జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ అధికారిని కవిత దేవి అన్నారు. మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు తమ భద్రతపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సన్నిహిత అనే కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీయు అధికారిని కవిత దేవి విద్యార్థులను ఉద్దే?శించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యాసనాలకు అలవాటు కాకుండా విద్య పైన దృష్టి ని కేంద్రికరించి చదువుకోని రానున్న రోజుల్లో ఉన్నత విద్యలు మరెన్నో చదువు కోవాలన్నారు. సమాజంలో విద్యార్థులపై జరుగుతున్న అరాచకాలను వివరించారు. విద్యార్థులు ఈ వయస్సులో తమ భద్రతను గుర్తు చేశారు. ఏవైనా అలాంటి సంఘటన ఎదురైతే పాఠశాల ఉపాధ్యాయులకు, మీా తల్లితండ్రులకు చెప్పాలన్నారు. విద్యర్థి దశనే జీవితంలో ముఖ్యమని ఇప్పటి నుండే ఉన్నత చదువుకు దిశ నిర్దేశం ఏర్పడుతుందన్నారు. టీనేజీ పిల్లలపై పడే ప్రభావలను గుర్తు చేశారు.విద్యార్థి దశలో విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలన్నారు. బాల్యవివాహలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఐసిడిస్ సూపర్ వైజర్ నశ్రత్, గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్,గ్రామ ఉపసర్పంచ్ సమత, వైద్యులు సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి, గ్రామ ఏ.ఎన్.మ్ లక్ష్మి, ఐకేపి సిఎలు కార్తీక,లావణ్య, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి నర్సమ్మ, జమున, కమలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో సెయింట్ మేరీస్ విద్యార్థిని ప్రతిభ



**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్‌లో తొమ్మిదవ తరగతి చదువుతున్న బి.శాన్వి ఈ నెల 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు గచ్చిబౌలిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీఎం కప్ కిక్ బాక్సింగ్ పోటీలలో పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా తరఫున వ్యక్తిగత విభాగంలో 50 కేజీల విభాగంలో పోటీపడి రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.10,000 నగదు బహుమతి అందింది.

ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపల్ కాటారాయప్ప హర్షం వ్యక్తం చేస్తూ, శాన్విని అభినందించారు.భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

## 10వతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వి. సి.హాల్ లో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తేదీ.25.02.2026 బుధవారం నుంచి 16.03.2026 వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, తేదీ.14.03.2026 నుంచి తేదీ.16.04.2026 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరం 8192 మంది విద్యార్థులకు 15 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అలాగే ఎస్ఎస్సి పరీక్షలలో 8318 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని 43 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చీటింగ్ వంటివి జరగకుండా చూడటానికి ముగ్గురు అధికారుల బృందంతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ను ఏర్పాటు చేశామని అన్నారు.

విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సమయానికి ప్రత్యేక బస్సులను సిద్ధం చేసినట్లు, పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు కేవలం హాల్టికట్ తప్ప ఎలాంటి వస్తువులను తీసుకు వెళ్లడానికి అనుమతి లేదని, తమ వస్తువులను భద్రపరచడానికి క్లోక్ రూమ్ సిద్ధం చేశామని,పరీక్ష కేంద్రాల సమీపంలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బి.ఎస్.ఎన్ సెక్షన్ 163 ( సి ఆర్ పి సి 144) అమలు చేయాలని,జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని అన్నారు.పరీక్ష కేంద్రం వద్ద పరీక్ష పత్రాల తరలింపులో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని,అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు త్రాగునీరు సౌకర్యవంతమైన బెంచి లను ,లైటింగ్,వైద్య శిబిరం తదితర వసతులను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8:30 నిమిషాలకే చేరుకోవాలని మధ్యాహ్నం 12 గంటల కు పరీక్ష పూర్తి అయిన తరువాతనే పరీక్షా కేంద్రాల నుంచి బయటికి వెళ్లాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎస్.పి.డాక్టర్ వినీత్ అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను,ఆర్ ఆర్.డి.ఓ.రామచందర్,డి ఐ ఈ ఓ,డీఈవో,ఆర్టీసీ డి. యం.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**జిల్లా ఎస్పీ**

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**పోలీసులు పరీక్ష కేంద్రం వద్ద అప్రమత్తంగా ఉండాలి**





**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం 15 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం నుండి 100 మీాటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని,సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు తమ తమ పరిధిలోని ప్రతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి,బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని, ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు,పరీక్ష అనంతరం పోస్ట్ ఆఫీస్ కు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల లోపల ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటిపై దాడి ?

**పేటలో బీజేపీ భగ్గుమన్న నిరసన**

**చట్టాన్ని ఉల్లంఘించే కాంగ్రెస్ గూండాగిరికి తగిన గుణపాఠం తప్పదు - కొండా సత్యా యాదవ్**

**నల్లగుడ్డలతో వినూత్న ఆందోళన**



**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘాటైన నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన ఈ ఆందోళనలో నాయకులు నోటికి నల్లగుడ్డలు ధరించి వినూత్నంగా నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కొండా సత్యా యాదవ్ మాట్లాడుతూ..

“చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గూండాగిరికి పాల్పడితే బీజేపీ సహించదు.ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తన సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు ఉద్దేశపూర్వక కుట్రలు పన్నుతున్నారు” అని మండిపడ్డారు. ఇటువంటి దాడులను తక్షణమే ఆపకపోతే రాబోయే రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరుగుతున్న దాడులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, వైస్ చైర్‌పర్సన్ మంజుల, కౌన్సిలర్లు సౌజన్య, ప్రభాకర్, రాఘవేందర్ రెడ్డి, అప్పిరెడ్డిపల్లి రాము, ఎరుకలి రఘు, కమలాపూర్ శ్రీనివాస్, మిర్చి వెంకటయ్య పాల్గొన్నారు.అలాగే బీజేపీ మండల నాయకులు సాయిబన్న,కృష్ణ, హనుమంతు, భరత్, పళ్ల రఘు, చేతన్,మణిశంకర్తో పాటు అనేక మంది పార్టీ కార్యకర్తలు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు.